సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502
ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

అక్టోబర్ 03, 2018

**శ్రీ గణేష్ సహకారి బ్యాంక్ లిమిటెడ్, నాశిక్, మహారాష్ట్ర కు జారీ చేసిన ఆర్బీఐ ఆదేశాలు డిసెంబర్ 29, 2018 వరకు తిరిగి పొడిగింపు**

భారతీయ రిజర్వు బ్యాంకు (ఆదేశం నం. డిసిబిఆర్.సీఓ/ఏఐడి/డి-13/12.22.435/2018-19 తేదీ సెప్టెంబర్ 27, 2018 ద్వారా) నాశిక్ లోని **శ్రీ గణేష్ సహకారి బ్యాంక్ లిమిటెడ్** కు అంతకుముందు జారీ చేసిన ఆదేశాలను మరో మూడు నెలలపాటు పొడిగించినది. ఈ ఆదేశాలు ప్రస్తుతం సమీక్షకు లోబడి, డిసెంబర్ 29, 2018 వ తేదీ వరకు అమలులో ఉంటాయి.

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 35 A (1) **(కోఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) ప్రకారం, తమకు దఖలుపరచబడిన అధికారాలతో రిజర్వు బ్యాంకు ఈ ఆదేశాలను విధించింది. ఆదేశాల నకలును ఆసక్తిగల ప్రజల పరిశీలనార్థం బ్యాంక్ పరిసరాలలో ఉంచడం జరుగుతుంది.**

రిజర్వు బ్యాంకు చే జారీ చేయబడిన ఆదేశాలను బ్యాంక్ యొక్క బ్యాంకింగ్ లైసెన్స్ రద్దు అయిందనిగా భావించరాదు. బ్యాంక్ తన బ్యాంకింగ్ బిజినెస్ ను నిబంధనలతో, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడేంతవరకు, నిర్వహిస్తారు. పరిస్థితులను బట్టి రిజర్వు బ్యాంకు ఈ ఆదేశాలలో మార్పు చేసే అవకాశాన్ని పరిశీలించవచ్చును.

అజిత్ ప్రసాద్
అసిస్టెంట్ అడ్వైజరు

ప్రెస్ రిలీజ్: 2017-2018/779.